**Series ΨYZXW/C** **Set-4**

**Q.P. Code 11**

Roll No. [ ][ ][ ][ ][ ][ ][ ][ ]

Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు
# TELUGU

*సమయం : **3** గంటలు* *మొత్తం మార్కులు : **80***

*Time allowed : **3** hours* *Maximum Marks : **80***

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **10** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **16** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **10** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **16** questions.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

## *General Instructions :*

1. *The question paper contains **4** sections.*
2. *Total 80 marks.*
3. *Section – A Reading Comprehension 10 Marks*
   *Section – B Creative Writing 10 Marks*
   *Section – C Grammar 24 Marks*
   *Section – D Literature 36 Marks*

## భాగం – ' ఎ '

**1. కింది గద్యాంశాలలో ఒక దానిని చదివి , ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి.** $5\times2=10$

హిందువులు పంచమవేదంగా భావించే మహాభారతాన్ని సంస్కృతంలో వేదవ్యాసుడు రచించాడు. మహాభారతం పద్దెనిమిది పర్వాల మహాకావ్యం. రాజరాజనరేంద్రుని కోరిక మేరకు, నన్నయ మహాభారతాన్ని తెలుగులో అనువదించడానికి పూనుకున్నాడు. నన్నయ రెండున్నర పర్వాలు అనగా ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వంలో సగభాగం రచించాడు. తిక్కన విరాటపర్వం మొదలుకొని స్వర్గారోహణపర్వం వరకూ పదిహేను పర్వాలు రచించాడు. అరణ్య పర్వంలో సగభాగాన్ని ఎఱ్ఱన రచించాడు. ఈ ముగ్గురు కవులను కవిత్రయం అంటారు.పూర్వం శకుంతల, దుష్యంతుల కుమారుడైన భరతుడు అనే రాజు భారతదేశాన్ని పరిపాలించాడు. అతని పేరుమీదే మన దేశానికి "భారతదేశం' అనే పేరు వచ్చింది. అతని తరువాత అతని వంశం వారు హస్తినాపురాన్ని రాజధానిగా చేసుకొని ఈదేశాన్ని పాలిస్తూ వచ్చారు. కొంతకాలానికి ధృతరాష్ట్రుడు హస్తినాపురానికి రాజు అయ్యాడు. అతడు పుట్టుకతో గుడ్డివాడు. అతని భార్య గాంధారి. వారికి వందమంది కుమారులు. వారిలో పెద్దవాడు దుర్యోధనుడు. ధృతరాష్ట్రుని తమ్ముడు పాండురాజు. అతడు రాజ్యాన్ని చూసుకుంటూ రాజ్యపాలనలో అన్నకు సహాయపడేవాడు. అతనికి ఇద్దరు భార్యలు. వారు కుంతి, మాద్రి. వీరికి ఐదుగురు సంతానం. వారు ధర్మరాజు,భీముడు,అర్జునుడు, నకులుడు, సహదేవుడు. ధృతరాష్ట్రుని కుమారులను కౌరవులనీ, పాండురాజు కుమారులను పాండవులనీ అంటారు. ఈ కౌరవ పాండవుల చరిత్రే మహాభారతం.

పాండవుల చిన్నతనంలోనే పాండురాజు మరణించాడు. అందువల్ల పాండవులను ధృతరాష్ట్రుడే పెంచి పెద్ద చేశాడు. ద్రోణాచార్యుని వద్ద కౌరవ, పాండవులు అన్ని విద్యలూ నేర్చుకున్నారు. కౌరవ, పాండవుల మధ్య చిన్ననాటి నుండి సఖ్యత లేదు. పాండవుల యొక్క నైపుణ్యాన్ని చూసి కౌరవులు అసూయ పడుతుండేవారు. కౌరవులతో జరిగిన జూదంలో పాండవులు ఓడిపోయారు. ఇచ్చిన మాట ప్రకారం పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం, ఒక సంవత్సరం అజ్ఞాతవాసం పూర్తి చేశారు. అనంతరం కౌరవుల వద్దకు సంజయుడిని రాయబారిగా పంపి, తమకు న్యాయంగా రావలిసిన అర్ధరాజ్యాన్ని ఇవ్వమని కోరారు. దుర్యోధనుడు నిరాకరించాడు. మరొకసారి ధర్మరాజు శ్రీకృష్ణుడిని రాయబారిగా పంపాడు. ధుర్యోధనుడు శ్రీకృష్ణుడి మాటను పెడచెవిన పెట్టాడు. దానితో రాజ్యభాగం కోసం కౌరవ, పాండవులకు యుద్ధం జరిగింది. ఆ యుద్ధం కురుక్షేత్రం అనే ప్రాంతంలో జరిగింది కాబట్టి కురుక్షేత్ర యుద్ధంగా ప్రసిద్ధిపొందింది. ఆ యుద్ధంలో కౌరవులు ఓడిపోయారు. తరువాత ధర్మరాజు రాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు ,రాజ్యాన్ని ప్రజాను రంజకంగా పాలించాడు.

**ప్రశ్నలు:–**

i) భారతాన్ని తెలుగులోనికి అనువదించినది ఎవరు **?**

a)నన్నయ b)తిక్కన

c)ఎఱ్రన d)పై వారందరూ

ii) తిక్కన భారతంలో ఎన్ని పర్వాలు తెనిగించాడు?

a)2 ½ b)15

c)16 d)14

iii) ధృతరాష్ట్రుని భార్యపేరు ఏమిటి?

a)కుంతి b)గాంధారి

c)మాద్రి d)ఎవరూ కాదు

iv) పాండు రాజుయొక్క భార్యలు

a)గాంధారి, మాద్రి b)కుంతి, మాద్రి

c)ధమయంతి, శకుంతల d)గాంధారి, ధమయంతి

v) శకుంతల, దుష్యంతుల కుమారుడు

a)నరకుడు b)భరతుడు

c)దుష్యంతుడు d)పాండురాజు

**లేదా**

సంస్కృతంలో కానీ, ఇతర భారతీయ భాషలలో కానీ అనంతమైన గద్య సాహిత్యం ఉంది. 'బృహత్కథామంజరి', 'కథాసరిత్సాగరం' విక్రమార్కకథలు దశకుమారచరిత్ర, పంచతంత్ర కథలు, కాశీమజిలీ కథలు భారతీయులకు పరిచయమైన కథలు. కథను చెప్పే వ్యక్తి శ్రోతయొక్క అవధానతను బట్టి చెప్పే తీరు మారుతుంది. అందుకోసం ఎన్నో మెలుకువలను, ఎంతో నైపుణ్యాన్ని పాటించి ప్రదర్శిస్తాడు. ఆధునిక పాఠకులకోసం ఆధునిక సామాజిక అవసరాలకోసం ఏర్పడిన సాహిత్య కథనం కథానిక. తెలుగులో నవలకంటే కథానిక ఆలస్యంగానే ప్రవేశించింది. మొదటి కథానిక 1902లో పుట్టింది. బండారు అచ్చమాంబ 'స్త్రీవిద్య' అనే కథానిక తొలికథానిక. తెలుగులోనే కాదు చాలా భాషల్లో నవలకంటే కథానికే ఆలస్యంగా పుట్టింది. గద్యరచనలే అయినా నవల – కథానిక రెండూ భిన్నప్రక్రియలే. పరిమాణంలో నవల కంటే కథానిక చిన్నదే అయినా, గుణంలో, ప్రభావంలో తిరుగులేనిది. Edgan Allen Poe, కథానికను గురించి "A short story is a prose narrative, requiring from half an hour to one or two hours in its perusal" - అన్నమాటలు కథానిక పరిధిని తెలుపుతాయి.

మానవ జీవితానికి సంబంధించిన ఒక చిన్న సంఘటనను తీసుకొని చెప్పే సమగ్రమైన భావచిత్రం కథానిక. 'ఏకాంశవ్యగ్రత', 'స్వయం సమగ్రత' – దీని లక్షణం. 'ఏకాంశవ్యగ్రత' అంటే పైన చెప్పినట్లు మానవజీవితంలోని ఏదో ఒక అంశాన్ని, ఆలోచనను తీసుకొని, దానిని మొదటినుండి చివరి వరకు చెప్పటం. అలాగే అవసరమైన విషయాన్ని అవసరమైనంతమేరకే అంటే ఇక చెప్పటానికేమీలేదన్నట్లు చెప్పటం స్వయంసమగ్రత. ఇంకా క్లుప్తంగా చెప్పటం, వస్తువు– వర్ణన– శైలీ పాత్రలు సహజంగ ఉండటం, చదువరికి ఉత్కంఠను కలిగించటం, రసప్రాధాన్యంగా కథను చిత్రించటం, అశ్చర్యావహంగా కథను ముగించటం, కథలో, కథనంలో వర్ణనలో ప్రతిసందర్భానికి అంతస్సూత్రత ఉండటం, కొత్తగా చెప్పగలిగే సృజనశక్తి, వాస్తవాధార కల్పనలు మాత్రమే ఉండాలనటం, వంటి

లక్షణాలను కథానికకు చాలామంది చెప్పారు. తెలుగు కథకులు ఆంగ్ల కథా విమర్శకుల నిర్వచనాలను అధిగమించి, కథానికను ఒక సామాజిక అనుభవంగా కూడా మలుచుకున్నారు. దీనికి కారణం ప్రజా జీవితంలో వివిధ రూపాలలో బలంగా ఉన్న కథన రీతులే అంటే ఆశ్చర్యం వేస్తుంది. 19వ శతాబ్దంలో ప్రజాజీవితంలో ప్రచారంలో ఉన్న ఈ కథన రీతుల్ని గ్రంథస్థం చేసే ప్రయత్నాలు జరిగాయి. 'బ్రౌన్ తాతాచార్యకథలు', మధిరసుబ్బన్న దీక్షితులు 'కాశీమజిలీ కథలు', 'మర్యాద రామన్న కథలు', మెకంజీ కైఫీయత్తులలోని వివిధ స్థల పురాణాలు, వివిధ చేతివృత్తులవాళ్ళు, గిరిజనులు, గృహిణులు చెప్పుకునే రకరకాల కథలు, జానపద కథలు, పొడుపుకథలు. అటువంటివి. గోండులు చెప్పుకునే కథల్ని ఎల్విన్, చెంచులు చెప్పుకునే కథల్ని హైమండార్ఫ్ సంకలన పరచి, ఇంగ్లీషు అనువాదాల్ని ప్రచురించారు. ఇలా తెలుగుకథకు మహోపకారం జరిగింది.

ప్రశ్నలు:-

i) తెలుగులో తొలి కథానిక ఏది?

a) కాశీమజిలీ కథలు
b) స్త్రీ విద్య
c) మర్యాద రామన్న కథలు
d) దశకుమార చరిత్ర

ii) చెంచుల కథల్ని సంకలన పరిచింది ఎవరు?

a) ఎల్విన్
b) హైమండార్ఫ్
c) డేవిడ్ బ్రౌన్
d) మెకంజీ

iii) స్వయం సమగ్రత అంటే ఏమిటి?

a) అవసరమైన విషయాన్ని అవసరమైనంతమేరకే అంటే ఇక చెప్పటానికేమీలేదన్నట్లు చెప్పటం
b) కథనంలో వర్ణనలో ప్రతిసందర్భానికి అంతస్సూత్రత ఉండటం
c) కొత్తగా చెప్పగలిగే సృజనశక్తి, వాస్తవాధార కల్పనలు మాత్రమే ఉండాలనటం
d) రస ప్రాధాన్యంగా కథను చిత్రించడం

iv) శ్రోతయొక్క అవధానతను బట్టి ఏమి మారుతుంది?

a) కథ యొక్క ఇతివృత్తం
b) కథ యొక్క నిడివి
c) కథ చెప్పేతీరు
d) కథలోని భాష

v) మానవజీవితంలోని ఏదో ఒక అంశాన్ని తీసుకొని, దానిని మొదటినుండి చివరి వరకు చెప్పడాన్ని ఏమంటారు?

a) కథానిక
b) నవల
c) 'ఏకాంశవ్యగ్రత.'
d) యాత్రారచన

## భాగం– ' బి '

2. కాకినాడ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న రూప, తమ పాఠశాలలో జరిగిన మాతృభాషాదినోత్సవం గురించి వివరిస్తూ, విజయవాడ బాలికోన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న అనూషకు రాస్తున్నట్లుగా లేఖ రాయండి. *4*

లేదా

జనాభా నియంత్రణ ఆవశ్యకతను వివరిస్తూ ప్రచురణార్థం పత్రికాసంపాదకునికి లేఖ రాయండి.

3. కింది వానిలో ఏదైనా ఒక అంశాన్ని వివరిస్తూ రెండువందల పదాలకు మించకుండా వ్యాసం రాయండి. *6*

i) వాతావరణ కాలుష్యం

ii) మాతృభాషలో విద్యాబోధన

iii) మద్యపాన నిషేధం

iv) విద్యార్థులు – రాజకీయాలు

v) విజ్ఞానయాత్రలు

## భాగం– ' సి '

4. సంధులకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. *4×1=4*

i) " వీడు చక్రపాణి" –ఇది ఏ సంధి?

a) త్రికసంధి b) ద్విరుక్తటకారసంధి

c) గసడదవాదేశ సంధి d) పడ్వాది సంధి

ii) "పడ్వాదులు" అనగా

a) పేద, బీద, బాలెంత b) పడు, పట్టు, పాడు

c) ఆ, ఈ, ఏ d) గ స డ ద వ

iii) సంధి అనగా

a)పూర్వ పరస్వరములకు పూర్వస్వరం రావడం b)పూర్వపరస్వరములకు పరస్వరం రావడం

c)పూర్వపరస్వరములకు అన్యస్వరం రావడం d)పూర్వపరస్వరములకు పూర్వపదం రావడం

iv) నట్టిల్లు – విడదీయగా

a) నట్టు + ఇల్లు b) నడు + ఇల్లు

c) నఱు+ ఇల్లు d) నడి + ఇల్లు

v) త్రికసంధికి ఉదాహరణను గుర్తించండి.

a) ఇవ్విధము b) ఏమేమి

c) సరసంపుమాట d) మనుమరాలు

5. ఛందస్సుకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. $4\times1=4$

"కులమున్ రాజ్యముఁ దేజమున్ నిలుపు మీ కుబ్జుందు విశ్వంభరుం"

i) పై పద్యపాదంలో ఉన్న గణాలు

a) భ ర న భ భ ర వ　　b) న జ భ జ జ జ ర

c) మ స జ స త త గ　　d) స భ ర న మ య వ

ii) పై పద్యపాదం ఏ వృత్తపద్యానికి చెందినది.

a) చంపక మాల　　b) ఉత్పలమాల

c) మత్తేభం　　d) శార్దూలం

iii) పై పద్యపాదంలో ఎన్నో అక్షరానికి యతిమైత్రి చెల్లుతుంది.

a) 11　　b) 10

c) 13　　d)14

iv) పై పద్యపాదంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి?

a) 19　　b) 20

c) 21　　d) 22

v). మ స జ స త త గ – అనే గణాలు ఏ వృత్త పద్యంలో వరుసగా వస్తాయి?

a) మత్తేభం　　b) ఉత్పలమాల

c) చంపకమాల　　d) శార్దూలం

6. సమాసాలకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. $4\times1=4$

i) "ఉపమాన ఉపమేయములకు అభేదము చెప్తే" అది ఏ సమాసము?

a) బహువ్రీహి సమాసం　　b) ద్విగుసమాసం

c) ద్వంద్వ సమాసం　　d) రూపక సమాసం

ii) కింది వానిలో బహువ్రీహి సమాసానికి ఉదాహరణ ఏది?

a) పినాకపాణి　　b) అష్టదిక్కులు

c) ధనలక్ష్మి　　d) కూరగాయలు

iii) ఉభయపదార్థ ప్రధానముగా గల సమాసమేది?

a) రూపక సమాసం　　b) బహువ్రీహి సమాసం

c) ద్వంద్వ సమాసం　　d) ద్విగు సమాసం

iv) ఆర్ఘ్యపాద్యములు– ఏ సమాసమో గుర్తించండి.

a) బహువ్రీహి సమాసం　　b) ద్విగుసమాసం

c) ద్వంద్వ సమాసం　　d) రూపక సమాసం

v) జ్ఞానజ్యోతి– విగ్రహ వాక్యాన్ని గుర్తించండి.

a) జ్ఞానమైన జ్యోతి
b) జ్ఞానము అనెడి జ్యోతి
c) జ్ఞానము మరియు జ్యోతి
d) జ్ఞానము యొక్క జ్యోతి

7. అలంకారాలకు చెందిన కింది వానిలో నాలుగు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. *4×1=4*

i) మేఘుడంబుధికి పోయి జలంబు తెచ్చి ఇస్తాడు.

లోకోపకర్తలకిది సహజ గుణము – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

a) ఉపమాలంకారం
b) అతిశయోక్తి అలంకారం
c)అర్థాంతరన్యాసాలంకారం
d)క్రమాలంకారం

ii) అతిశయోక్తి అలంకార లక్షణం ఏది?

a)విశేషవాక్యాన్ని సామాన్యవాక్యంతో పోల్చడం
b)ఉపమేయాన్ని ఉపమానంతో పోల్చడం
c) గోరంతను కొండంతలు చేయడం
d)సామాన్య వాక్యాన్ని విశేషవాక్యంతో పోల్చడం

iii) రామాయణ మహాభారతాలను వాల్మీకీ వ్యాసులు రచించారు – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

a) యథాసంఖ్యాలంకారం
b) ఉపమాలంకారం
c) అర్థాంతరన్యాసాలంకారం
d) అతిశయోక్తి అలంకారం

iv) ఈ మంటలు ప్రళయాగ్ని లాగా దిక్కులన్నీ కప్పి వేస్తున్నాయి– ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

a) ఉపమాలంకారం
b) అతిశయోక్తి అలంకారం
c)అర్థాంతరన్యాసాలంకారం
d)క్రమాలంకారం

v) 'సమానధర్మం' అనగానేమి?

a) ఉపమేయ, ఉపమానాలలో ఉన్న సమాన గుణం
b) ఉపమేయాన్ని ఉపమానంతో పోల్చి వర్ణించడం
c) ఉపమేయ,ఉపమానాలకు అభేదం చెప్పడం
d) ఉపమాన ఉపమేయాలకు పోలికను తెలిపే పదం

8. కింది వానిలో నాలుగు జాతీయాలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. *4×1=4*

i) కాలికి బుద్ధిచెప్పు

a) పశ్చాత్తాప పడడం
b) పారిపోవడం
c) ఎక్కువ దూరం నడవడం
d) విశ్రాంతి తీసుకోవడం

ii) చెవికోసుకొను

a) ప్రతిజ్ఞచేయడం
b) అసూయపడడం
c) శ్రద్ధగా వినడం
d) ఎదురు చూడడం

iii) ఏ ఎండకాగొడుగుపట్టు

a) సమయానికి లక్ష్యాన్ని చేరడం
b) పేరు సంపాదించడం
c) సమయానుకూలంగా మారిపోవడం
d) ఎండలో గొడుగు వేసుకొని వెళ్ళడం

iv) ఉడుతాభక్తి

a)పూజలు చేయడం
b) దైవభక్తి కలిగి ఉండడం
c)ఉడతలను పూజించడం
d) చేతనైన సహాయం

v) అగమ్యగోచరం

a) దిక్కుతోచని స్థితి
b) పని లేకపోవడం
c) దారితప్పడం
d) ప్రమాదం సంభవించడం

9. కింది వానిలో రెండు సామెతలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. *2×1=2*

i) మంత్రాలకు చింతకాయలు రాలవు

a) భౌతిక ప్రయత్నం కన్నా మానసిక ప్రయత్నం మేలు
b) శ్రమకొలది ఫలితం
c) మానసిక ప్రయత్నం కన్నా భౌతిక ప్రయత్నం మేలు
d) మంత్రాలకు చింతకాయలు భయపడవు

ii) మానవసేవే మాధవసేవ

a) దేవునికి సేవ చేస్తే మనుషులకు సేవచేసినట్టే
b) మనుషులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్టే
c) ప్రతిరోజూ దేవున్ని పూజించాలి
d) మనుషులకు ఉపకారం చేయకూడదు.

iii) బూడిదలో పోసిన ఏన్నీరు

a) కష్టాలు కోరి తెచ్చు కోవడం
b) నిరుత్సాహపడడం
c) శ్రమ వృథాకావడం
d) ఓడిపోవడం

10. కింది వానిలో రెండు పదాలకు సరైన పర్యాయపదాలను గుర్తించి రాయండి. *2×1=2*

i) మూషికం

a)కూర్మము, తాబేలు
b) హిరణ్యం, జింక
c) మార్జాలం, పిల్లి
d) ఎలుక,హిరణ్యకం

ii) భాస్కరుడు

a)ఈశ్వరుడు, శివుడు
b) రవి, భానుడు
c) జాబిలి, చంద్రుడు
d) సముద్రుడు, సాగరుడు

iii). స్త్రీ

a) అంబ, పార్వతి
b) పడతి, వనిత
c) అక్షి, చక్షువు
d) నీడజము, పతగము

## భాగం– ‘ డి ’

11. కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. *1×4=4*

i) చదువుకున్నవాళ్ళంతా తమ కష్టఫలాన్ని తింటూ పట్నాలలో సౌఖ్యాలు అనుభవిస్తున్నారన్న రచయిత అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు?

ii) గోరంత దీపం కథానిక ద్వారా మీరు గ్రహించిన ముఖ్యమైన విషయాలను రాయండి.

iii) “సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు” దీనితో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు?

12. కింది వానిలో రెండు వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలను రాయండి. *2×3=6*

i) పరధనాపహరణముకంటె దిరియుట మంచిది.

ii) ‘అయితే యీ రూపాయిని గుణించి అణాలు చేయి”.

iii) అవును బాబూ ! నిజంగా అతడు అదృష్టవంతుడే!

iv) సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు.

13. కింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. *1×6=6*

i) తన చూ పంబుధిమీద జూచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చి తోఁ
క నభోవీథికిఁ బెంచి యంఘ్రు లిఁటియంగాఁ బెట్టి బిట్టాది గ్ర
క్కున నక్కొండ యడంగఁద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్.

ii) వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా! యిటు రమ్మనిపిల్చె హస్తసం
జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లుఘల్లనన్.

14. కింది వానిలో రెండు వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలను రాయండి. $2\times3=6$

i) 'వనితారత్నంబు లీ భవ్యహైందవ భూజంగమ పుణ్యదేవతలు'

ii) 'నీరమె శుక్తిలోబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్'

iii) మానవ చరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే

iv) బలిమందిరంబు వాకిలియొ యనగన్

15. కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. $1\times4=4$

i) మాతృభావన పాఠం ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి?

ii) సజ్జన లక్షణాలు పేర్కొనండి.

iii) మానవ ప్రస్థానంలో కళ, కవిత , విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు గదా! దీనినెలా సమర్థిస్తారో రాయండి.

16. కింది వానిలో రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి. $2\times5=10$

i) రామలక్ష్మణులు విశ్వామిత్ర యాగాన్ని సంరక్షించిన విధాన్ని రాయండి.

ii) వాలి సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

iii) రామరావణ యుద్ధాన్ని వివరించండి.

iv) రావణుడు మారీచుడి సహాయంతో సీతాదేవిని అపహరించిన వృత్తాంతాన్ని రాయండి.

★ ★ ★